BHARATH SAMACHAR DIGITAL

30, జనవరి 2026, శుక్రవారం

భారత్ సమాచార్

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



భారత్ సమాచార్, కర్నూలు జిల్లా: పత్తికొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంకుమార్ చేతుల మీదుగా భోయ లక్ష్మన్న (మరణాంతరం) భార్య భోయ సరస్వతికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 1 లక్ష చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల కష్టసుఖాల్లో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కార్యకర్తల కుటుంబాలను ఎప్పటికీ విస్మరించబోమని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar